తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

జాతీయ దిన పత్రిక

RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

21 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 293

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



తరంగాలు-హైదరాబాద్,

రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు -మిగతా 2 లో

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

- ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా

తరంగాలు-విజయవాడ,

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనా అన్నారు. ఇప్పటి వరకు 46 మంది వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించామన్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గంటే తీవ్ర చర్యలు ఉంటాయని -మిగతా 2 లో






## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం





### హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీస్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్టపి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర -మిగతా 2 లో


## సిఎంగా రేవంత్‌కు తొలి పరీక్ష

- దాపాదాస్ మున్షీకి సైతం పరీక్షనే
- పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు వీరి లక్ష్యం



తరంగాలు-హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీగా దీప్ దాస్ మున్షీ , ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎదుర్కోనున్న తొలి ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలను ఆ ఇద్దరు నేతలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక 14 స్థానాలు పక్కా అంటున్న కాంగ్రెస్ నేతల ఎ÷-లాన్ వర్కవుట్ అవుతుందో లేదో చూడాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నుండి పోటీ కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. టికెట్ల కోసం అధిష్ఠానం చుట్టూ ఆశావాహులు చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. పక్క పార్టీల నేతలు సైతం హస్తం పార్టీ -మిగతా 2 లో



## మరో రెండురోజులు చల్లటి వాతావరణం

- చిరుజల్లులతో చల్లబడ్డ తెలుగు రాష్ట్రాలు

తరంగాలు-హైదరాబాద్

మండుతున్న ఎండలకు జనం అల్లాడుతున్న తరుణంలో చల్లగాలులు, చిరుజల్లులు తెలుగు రాష్ట్రాల ప్రజలను పులకరించేలా చేశాయి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులకు ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందారు. -మిగతా 6 లో


## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

-ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ

-17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు


-మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు

6 లో




## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీకి కూడా మోడీ ఫోన్
- యుద్ధ నివారణ చర్యలపై ఇరు దేశాల నేతల చర్చ



2 లో

## కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

- దానంను అభ్యర్థిగా నిలిపేందుకు కసరత్తు
- చేరికలతోనూ దూకుడు పెంచుతున్న రేవంత్



తరంగాల -హైదరాబాద్,

రానున్న వారంత రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్లోకి మరిన్న చేరికలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రధానంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు చేరబోతున్నారని సంకేతాలు వస్తున్నాయి. తాజాగా చేరిన దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. బిజెపికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దానం నాగేందర్ అయితేనే కిషన్ రెడ్డిని ఓడించవచ్చని రేవంత్ రెడ్డి -మిగతా 2 లో

## లిక్కర్ స్కామ్‌లో బోయినపల్లి అభిషేక్‌కు ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు



తరంగాల -న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బోయినపల్లి అభిషేక్ రావుకు స్వల్ప ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం అభిషేక్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అభిషేక్ భార్య అనారోగ్యంతో ఉందన్న కారణంగా ఐదు వారాల బెయిల్‌ను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. -మిగతా 2 లో

# తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం స్వీకారం



(మొదటి తరువాయి)


అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం

# రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

(మొదటి తరువాయి)

వినిపించవా? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారాస పోరాడుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



(మొదటి తరువాయి)

మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్రమం అయినా అనుమతులు తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు 392 దరఖాస్తులు పరిష్కరించాం. వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించాం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుంది. సీ విజిల్ యాప్‌లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నాం. సీ విజిల్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి పంపవచ్చు.ఇప్పటి వరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు తొలగించాం. 385 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం. 3 రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం తనిఖీల్లో 173 బృందాలు పాల్గొంటున్నాయి. పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదు. ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చు. పూర్తిగా పరిశీలించి అంశం ఆధారంగా నిర్ణయం ఉంటుంది. రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటాం. డీఎస్సీ వాయిదా వేయాలని వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్సీ నియామకంపై ఎన్నికల కమిషన్‌కు పంపిస్తున్నాం. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుందని సీఈవో స్పష్టం చేశారు.

# లిక్కర్ స్కామ్‌లో బోయినపల్లి అభిషేక్‌కు ఊరట

(మొదటి తరువాయి)

అభిషేక్‌ను హైదరాబాద్‌కు వెళ్లేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు.. పాస్‌పోర్టును సరెండర్ చేయాలని.. ఆయన ఫోన్ నెంబర్ ఈడీ అధికారులకు ఇవ్వాలని, అలాగే ఆయన భార్యకు హైదరాబాద్‌లోనే చికిత్స అందించాలని షరతులు విధించింది. అలాగే మిగిలిన బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంటుందని తెలిపింది. ఈ సందర్భంగా.. ట్రయల్ కోర్టు విచారణపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈడీ కేసుల్లో ట్రయల్స్ జాప్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్రయల్స్ జాప్యం జరిగితే నిందితులు నెలల తరబడి జైల్లోనే ఉండాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ స్కామ్‌లో 2022 అక్టోబర్‌లో అభిషేక్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసింద

# సిఎంగా రేవంత్‌కు తొలి పరీక్ష

(మొదటి తరువాయి)

నుండి పోటీ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. పలు పార్టీల కీలక నేతలు ఏఐసీసీ నేతలతో చర్చలు జరుపుతూ తాము ఆశించిన టికెట్ ఇస్తే కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమని చెబుతున్నట్లు సమాచారం. మరోవైపు ఇండియా కూటమిలో భాగంగా ఉన్న తమకు ఒక్కో సీటు ఇవ్వాలని సీపీఐ, సీపీఎం అడుగుతున్నట్లు సమాచారం.లోక్ సభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ క్రమంలో కనీసం 14 సీట్లు గెలవడమే లక్ష్యంగా పావులు కదులుతున్న కాంగ్రెస్ పార్టీ..గెలవడానికి కావాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. పక్కా వ్యూహంతో అసెంబ్లీ ఎన్నికల టార్గెట్ అందుకున్న విధంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే వ్యూహం అమలు పరచాలని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ మొదలు పెట్టిందనే చెప్పాలి. ఫిబ్రవరి 2 న జరిగిన ఇంద్రవెల్లి బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం మోగించారు. ఇక ఆ తర్వాత జరిగిన కొస్గి సభలో పార్లమెంట్ ఎన్నికల టా÷-గ్గ÷ట్‌ను రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకే లోక్‌సభ ఎన్నికల విషయంలో అన్ని పార్టీల కంటే స్పీడ్‌గా హస్తం పార్టీ ఉంది. ఆశావహుల నుండి అప్లికేషన్లు స్వీకరించిన కాంగ్రెస్ వాటిని వడబోసే పనిలో ఉంది. అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా రేవంత్ పై పెట్టిన అధిష్ఠానం గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేయమని ఆదేశించింది. ఇప్పటికే మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించిన రేవంత్ మరో 16 మందిని కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ ప్రకటించడానికి కసరత్తు చేస్తోంది. సీట్ల ఎంపికలో గెలుపు గుర్రాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. దానిలో భాగంగా బీసీలకు నాలుగు టికెట్లు ఇచ్చే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలావుంటే, కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కొనసాగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నుండి కీలక నేతలు వరుసగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇప్పటికే మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఆయన సతీమణి



ప్రస్తుత వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, కార్పొరేటర్ బాబా ఫసియోద్దీన్, బొంతు శ్రీదేవి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, దానం నాగేందర్, రంజిత్ రెడ్డి,తదితరులు కాంగ్రెస్ గూటికి చేరారు. పలు పార్టీల చాలా మంది కీలక నేతలు ఏఐసీసీ నేతలతో టచ్ లో ఉన్నారని పార్లమెంట్ ఎన్నికలలోపే వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని సమాచారం. ఇక ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడతాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు

# కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

(మొదటి తరువాయి)


భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలుత దానంను చేర్చుకునేందుకు పావులు కదిపారు.ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఖరారు చేసే పనిలో రేవంత్ ఢిల్లీ వెళ్లారు. ఇప్పటివరకు కేవలం మాజీలకు మాత్రమే పరిమితమైన వలసలు సిట్టింగ్‌ల వరకు వచ్చేశాయి. రేవంత్ సర్కార్ కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని అలర్ట్ చేసినట్టు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలు వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. లోక్‌సభ ఎన్నికల ముందు వారు పార్టీ మారడం అంత కలవరపెట్టే విషయం కాదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా పార్టీ మారడం పార్టీ పెద్దలను ఆందోళనకి గురి చేస్తోంది. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కి ఫిర్యాదు చేశారు. మరోవైపు దానం బాటలోనే ఇంకెంతమంది ఎమ్మెల్యేలు పార్టీని వీడతారో అనే భయం బిఆర్ఎస్‌లో మొదలైంది. దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలన్న ఆలోచన కారణంగా ముందుగా పార్టీలో చేర్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునే ఉద్దేశంతో చాలా మందితో సంప్రదింపులు జరిపినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేలకు ఉన్న వివిధ రకాల వ్యాపార సమస్యలు, ఇతర అంశాల ఆధారంగా కాంగ్రెస్ నుంచి వస్తున్న ఒత్తిడితో ఎక్కువ మంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేల కదలికలపై బీఆర్ఎస్ హైకమాండ్ పరిశీలనచేస్తోంది. ఫిరాయిస్తారు అని అనుమానం ఉన్న ఎమ్మెల్యేలను కేటీఆర్, హరీష్ రావులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అధికారంలో లేకపోతే ఎలాంటి బుజ్జగింపులు అయినా పని చేయడం కష్టమన్న వాదన ఉంది. కాంగ్రెస్ లెజిస్టేచర్ పార్టీల్ని రెండుసార్లు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు అరకొర మెజార్టీ లభించింది. ఆ సమయంలో ఓటుకు నోటు కేసు

బయటపడటంతో .. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేల ను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు కేసీఆర్. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించింది. దీనికి సాక్ష్యంగా 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల ద్వారా తేలిపోయింది. పార్టీ ఫిరాయించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరూ గెలిచారు. కానీ రెండోసారి భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ కేసీఆర్ మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించ లేదు. ఈ ఫిరాయింపు దారులంతా ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయారు. రెండు సార్లు కాంగ్రెస్ ఎల్పీల్ని విలీనం చేసుకున్నా ... తమ పార్టీ గెలిచిందని ఫిరాయింపుల ద్వారా ఏమీ జరగదని,రేవంత్ రెడ్డి సీఎంగా ఎన్నికయిన తర్వాత ప్రకటించారు. అయితే తమ ప్రభుత్వాన్ని జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఆ మాటలన్న తర్వాత కూడా ప్రభుత్వ మనుగడపై అదే పనిగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కడియం శ్రీహరి లాంటి కీలక నేతలు తరచూ లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉండదని చెబుతున్నారు. హస్తం నేతల్ని డిఫెన్స్ లో పడేయడానికి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ వారు చేసిన కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో తీవ్రంగా స్పందిస్తున్నారు. మానవ బాంబులు అవుతామని కూడా ప్రకటించారు. ఇప్పుడు అదే కారణం చూపించి పార్టీ నేతల్ని.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక పాడి కౌశిక్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి మరింత రెచ్చగొట్టినట్టు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జంపింగ్‌ల విషయంలో బీ ఆర్ ఎస్ చేసిన తప్పే మీరూ చేస్తారా అంటూ మాజీ ఎంపి వినోద్ ప్రశ్నించారు. మేము తప్పు చేశాము అని స్వయంగా ఒప్పుకున్నట్లు అయింది. కానీ ప్రభుత్వాన్ని పడగొడతాము అని నేరుగా హెచ్చరికలు జారీ చేసిన తర్వాత.. అదే బాటలో వెళ్లకుండా ఎలా ఉంటారన్నది సహజంగా వచ్చే ప్రశ్న. ప్రభుత్వాన్ని కాపాడుకోలేక పోవడం రేవంత్ రెడ్డి చేతకాని తనం అవుతుంది. ఇదే అవకాశాన్ని ఉపయోగించుకుని రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారు. అందుకే చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చాలని ప్రయత్నం చేస్తే ఏం చేయాలో మాకు కూడా వ్యూహం ఉందంటూ రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ చేశారు. మేము మొదలుపెడితే మీ పార్టీలో ముగ్గురు లేదా నలుగురు మాత్రమే మిగులుతారని హెచ్చరించారు. చెప్పినట్టే వలసలకు గేట్లు ఎత్తారు. ఆ విషయం స్వయంగా రేవంత్ రెడ్డే చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచింది.

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

న్యూఢిల్లీ-తరంగాలు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు.

ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశాను. రాబోయే రోజుల్లో భారత్-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల



బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను హైవే రోడ్డు పనులను తనిఖీ చేసిన కలెక్టర్





తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతాండ, మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు.గుడ్ల బరువు ను తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గ్రుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు.అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం సూర్యాపేట హైవే రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు, నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రేడియం స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతాండ మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, మద్దులపల్లి మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, పొన్నెకల్ కేంద్ర ప్రాధమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, ఖమ్మం రూరల్ ఎంపిడివో ఎస్. కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారి శ్యాసన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్

**- మీ ఓటు మోదీ కోసమే...**
**- రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరు అభివృధికి పట్టం కట్టాలి.**
**- బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరీ రమేష్.**
**- అరూరి అధ్వర్యంలో బీజేపీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.**
**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు...**







తరంగాలు ప్రతినిధి/వరంగల్ :

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభివృద్ధికి అండగా నిలుస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనీ బీజేపీకి ప్రజలు ఓటు వేసి ఫిర్ ఎక్ బార్ మోడీ సర్కార్ కి మద్దతుగా నిలవాలి అని బిజెపి నాయకులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బుదవారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఐనవోలు మండల లోని ఒంటిమామిడి పల్లి,ఐనవోలు, వర్ధన్నపేట ఎనుమముల నుండి పలువురు నాయకులు బి అర్ ఎస్ పార్టీ నుండి వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు అరూరి రమేష్ అధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.వీరికి ధర్మారావు, ఆరూరి రమేష్ బిజెపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో పెండ్లి తిరుపతి రెడ్డి - మాజి ఎంపిటిసి,కొట్టం రాజు - మాజి ఉపసర్పంచ్,ఆత్మకూరు వెంకటేశ్వర్లు - వర్ధన్నపేట మాజి వార్డు సభ్యులు,పత్రి సుభాష్ - 14 వ డివిజన్ బి అర్ ఎస్ ఉపాధ్యక్షులు , జైపాల్,గూడ రాజి రెడ్డి,గోనె రాజు,పెంతల అశోక్,పెండ్లి ప్రశాంత్,ప్రవీణ్,నర్సింహ, రాం గోపాల్ వర్మ,నాగరాజు,అగరెడ్డి,మోహన్,రాజేశ్,సునీల్, తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రావు అమరేందర్ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,పార్లమెంట్ కన్వినర్ తాల్లపల్లి కుమారస్వామి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడేపల్లి రాజేశ్వర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, వార్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, బిజెపి నాయకులు చల్లా జైపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జలగం రంజిత్ రావు, బోల్లేపల్లి మహేశ్వర్ గౌడ్, వెంకట్ రావు, రాంబాబు,,ఐనవోలు దేవస్థాన మాజి చైర్మన్ జైపాల్ యాదవ్,పాక్స్ ఛైర్మన్ రమేష్ ,మాజి మార్కెట్ డైరక్టర్ ఏకాంతం గౌడ్,పాక్స్ డైరక్టర్ షణ్ముక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ ఇనుగాలకు శుభాకాంక్షలు

**-మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ రామకృష్ణ**



తరంగాలు/హైదరాబాద్

వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హైదరాబాద్ లోని కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి నివాసంలో జిల్లా నాయకులతో కలిసి కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఇనుగాల సొంత గ్రామం నాది కూడా అయినందుకు చాలా సంతోషం గా వుంది అన్నారు. జిల్లాలో సీనియర్ నాయకులుగా అందరికి ట్రస్ట్ ద్వారా సేవలాందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపక భాస్కర్, బీమాదేవరపల్లి మండల అధ్యక్షులు ఎస్సి సెల్ కిరణ్ ,వల్లల జగన్ గౌడ్, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకుల సురేందర్ రావు జన్మదిన వేడుకలు




తరంగాలు ప్రతినిధి/రాయపర్తి

రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో రైతు బందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ సర్పంచ్ జగన్ నాయక్, కో ఆప్షన్ మెంబెర్ అశ్రఫ్ పాషా, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, గుడ్ల గురునాథము, బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు సత్తూరి నాగరాజు, కార్యాలయ కార్యదర్శి ఉబ్బని సింహాద్రి, యూత్ నాయకులు చందు సతీష్, దాసరి శ్రీనివాస్, పూజరి సంతోష్, ఐత రవి, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ లీలోథీయా ను కలిసిన

**- వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ...**

తరంగాలు/హైదరాబాద్



ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో నేషనల్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ అధ్యక్షుడు రాజేష్ లీలొథీయా ను మర్యాదపూర్వకంగా వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా రాజకీయంలో డాక్టర్ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషి కి అభినందించారు. భవిష్యత్తులో మంచి అవకాశం వస్తుందని ఆశీర్వదించారు. అనంతరం డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పెద్దలు నేషనల్ చైర్మన్ ఆశీర్వాదం చాలా స్ఫూర్తినిచ్చిందని అన్నారు. దీంతో ఇంకా నాలో పట్టుదల పెరిగిందని పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం భవిష్యత్తులో ఇంకా కష్టపడి పని చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద పూర్తి నమ్మకం ఉందని తప్పకుండా కష్టపడి పనిచేసే నాలాంటి కార్యకర్తకు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కార్గే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి,సీతక్క, పొంగులేటి కొండ సురేఖ మురళి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవ రెడ్డి, యశస్విని రెడ్డి, ఇందిరా, ఇతర ఎమ్మెల్యేలు అందరు కూడా సహకరిస్తారని తప్పకుండా టికెట్టు వచ్చేలా నన్ను ఆశీర్వదిస్తారని నమ్ముతున్నానని డాక్టర్ రామకృష్ణ అన్నారు. నాకు గుర్తింపు ఇస్తుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు వల్లాల జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు

**-శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో డి సి సి బి చైర్మన్ దోండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, పాలకుర్తి నాగేశ్వరరావు,మారం కరుణాకర్ రెడ్డి, సామినేని సురేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం

**- తహసీల్దార్ సూర్య నారాయణ**



పినపాక/తరంగాలు

పినపాక మండలంలో ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. పినపాక మండలంలో ఇసుక రవాణా చేసే ప్రాంతాలను పరిశీలించామని అవసరమైన చోట ట్రంచ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇసుక రాత్రి వేళల్లో అక్రమ రవాణా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు ఉంటాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా అక్రమ రవాణా అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా చేసిన ట్రాక్టర్ లను గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. మన ఊరు మన ఇసుక ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటే గ్రామ పంచాయతీలకు సైతం లాభం వస్తుందని తెలిపారు.

## సప్త కళా సమ్మేళనం బ్రోచర్ విడుదల...



తరంగాలు /ఖమ్మం టౌన్ :

స్థానిక భక్తుల క్షేత్రంలో ఈ నెల 24న ఫైర్ ప్రార్ధవిక,పండు ఎంటర్టైన్మెంట్ వారి సమర్పించు సప్త కళా సమ్మేళనం మార్చి 24న ఆదివారం సాయంత్రం 6:30 కు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సమ్మేళనం బ్రోచెర్ ను నిర్వాహకులు ఫైర్ రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు కళాసారది డాక్టర్ నాగబతిని రవి, డాక్టర్ వేల్పుల విజేత హాజరై విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలను కళాకారులను ప్రోత్సహించడానికి ఖమ్మం కళాపరిషత్ వారు ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు. అదేవిధంగా ఫైర్ రవి అనే కళాకారుడు చిన్నప్పటి నుంచి చాలా కష్టపడి పైకి వచ్చాడని ఇలాంటి కళాకారులను ప్రోత్సహించడం మా బాధ్యత అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. అదే విధంగా మార్చి 24 ఆదివారం సాయంత్రం 6:30 కు జరగబోయే సప్త కళా సమ్మేళనానికి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రజలు, కళాకారులు, కళాపోషకులు, అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు .

## 2.9 కిలోల ఎండు గంజాయి పట్టివేత



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

అయోధ్య పురం రైల్వే గేట్ పక్క నుండి గంజాయి తీసుకొని వస్తుండగా బుధవారం రోజు ఉదయం 8 గంటలకు పెట్రోలింగ్ డ్యూటీ లో గల మడికొండ ఎస్ఐ,సిబ్బంది గమనించి పట్టుకున్నారు. వారి వివరాలు వేల్పుల ఆనంద్ తండ్రి యాదగిరి వయస్సు 26 సం కులం మాదిగ వృత్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ రహమత్ నగర్,కొంగరి పవన్ కళ్యాణ్ తండ్రి నాగరాజు వయస్సు 25 సం కులం మాల వృత్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్,బోడగుట్ట కాజీపేట.గాలి తరుణ్ తండ్రి శ్రీనివాస్ వయస్సు 17 సం కులం మాదిగ వృత్తి విద్యార్థి వైయస్సార్ నగర్ కాజీపేట అను ముగ్గురికి గత కొంతకాలంగా గంజాయి త్రాగే అలవాటు ఉంది గంజాయి తాగే సమయంలో వీరు ముగ్గురు స్నేహితులు అయినారు వీరిలో వేల్పులు ఆనంద్ గత కొంతకాలంగా విశాఖపట్నం అరకు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర ఎండు గంజాయి కొనుక్కొని వచ్చి కాజీపేటలో దానిని చిన్నచిన్న ప్యాకెట్లు చేసి ఎక్కువ ధరకు తన స్నేహితులైన కొంగరి పవన్ కళ్యాణ్,గాలి తరుణ్ ద్వారా అమ్మించి వారికి కొంత లాభం ఇచ్చి వారికి తాగించడానికి గంజాయి ఇస్తున్న క్రమంలో వారు మాకు ఎక్కువ లాభాలు కావాలని అడగగా ముగ్గురు కలిసి విశాఖపట్నం అరకు వెళ్లి అక్కడ గుర్తుతెలియని వ్యక్తి దగ్గర రెండు కిలోల 900 గ్రాముల గంజాయి కొని బుధవారం రోజు కాజీపేట రైల్వే స్టేషన్ లోని లాబీ దగ్గర ముగ్గురు ట్రైన్ దిగి టీవీఎస్ స్కూటీ పై ముగ్గురు అయోధ్య పురం రైల్వే గేట్ పక్కన గల దారి గుండా గంజాయి తీసుకొని వస్తుండగా ఉదయం 8 గంటలకు పెట్రోలింగ్ డ్యూటీ లో గల మడికొండ ఎస్ఐ,సిబ్బంది పట్టుకున్నారు. ఎఫ్ ఐ ఆర్ చేసి రిమాండ్కు తరలించినట్లు సీఐ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు

# టార్గెట్ మార్చి 31

**-100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయడమే లక్ష్యం**

**-మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణ పరిధిలో ఉన్న ఇట్టి పన్నులు మార్చి 31 నాటికి 100 శాతం వసూలు చేయడమే లక్ష్యం అని మున్సిపల్ కమీషనర్ ఇ. జోనా అన్నారు.బుదవారం మున్సిపాలిటీ అధికారులతో కలిసి కమిషనర్ జోనా ఇంటి పన్నులు వసూలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులకు ప్రతి రోజు రూ.50 వేల చొప్పున టార్గెట్ ఇచ్చి గత 3 నెలల నుండి రెవెన్యూ విభాగములో ఉన్న రెవెన్యూ ఇన్ స్పెక్టర్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్ ప్రతి రోజు ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 7:00 గంటల వరకు వార్డుల వారిగా పన్నులు వసూలు చేయడం జరుగుతుందన్నారు.వర్ధన్నపేట మున్సిపాలిటీకి కమీషనర్ గా బాధ్యతలు తీసుకున్నప్పుడు 2023-2024 సంవత్సరం ఇంటి పన్నుల వసూలు 18 లక్షలు (33శాతం)వసూలు కావడం జరిగిందని, ప్రస్తుతం ఇంటి పన్నులు 45లక్షలు (80శాతం)వసూలు చేయడం జరిగింది అన్నారు. మార్చి 31 నాటికి 100 శాతం వసూలు చేయడమే లక్ష్యంగా మా మున్సిపాలిటి అధికారులు, సిబ్బంది ప్రతి రోజు ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని పట్టణ ప్రజలు మా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏలూరు శ్రీనివాసరావు కి ఆత్మీయ సన్మానం

**-మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తోని పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారు**






పినపాక/తరంగాలు

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు కొత్తగూడెం క్లబ్ లో అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తోని పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని మహిళలు ఉద్యోగాలలో రాజకీయాలలో కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని వారి సహకారం ఓపికకు చేతులెత్తి మొక్కలని సూచించారు.అందరూ మహిళలకు కుటుంబ వ్యవహారాలలో ఉద్యోగ వ్యవహారాలలో సహకరించి వారికి ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం జిల్లా పాలనాధికారిగా మహిళా జిల్లా నీ ముందుకు నడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారందరి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని వివరించారు. మహిళా అధికారులకు రావలసిన కల్పించవలసిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు సమావేశం కావడానికి వారి సమస్యలను చర్చించడానికి కనీసం యూనియన్ కార్యాలయాలు కూడా అందుబాటులో లేవని వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులకు వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే మహిళా అధికారులకు వారి సేవలను గౌరవిస్తూ సన్మానించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మహిళ విద్యార్థులకు సుమారు 40 మందికి నూతన వస్త్రాలు టీజీవో తరఫున బహకరించటం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు అన్ని సంఘాల నాయకులు సభ్యులు ఏలూరు శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి విజయ్ కుమార్ కార్యదర్శి కష్టాల వెంకటేశ్వర్లు కోశాధికారి బీదస్రు అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహం డివిజన్ అధ్యక్షులు జై తిరుపతి కార్యదర్శి ఎన్ కనకదుర్గ మహిళా అధ్యక్షురాలు జిల్లా అధికారులు దుర్గమ్మ రుక్మిణి దేవి విజేత తిరుమలేష్ యు శ్రీనివాస్ ధన్సింగ్ ఎం శ్రీనివాస్ మోదుగ వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా టీజీవో కార్యదర్శి యాదాద్రి టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమర్ నేను రామారావు కార్యదర్శి చైతన్య భార్గవ్ వివిధ సంఘాల ఉద్యోగ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన ఎంపీ ఓ వెంకటేశ్వరరావు



పినపాక/తరంగాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెనపాక మండలం ఇప్పాక గ్రామ పంచాయతీలోని ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు సెక్రటరీ అరుణశ్రీ పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ నీటి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన అధికారి ఎంపిఓ వెంకటేశ్వరరావును పలువురు గ్రామస్తుల అభినందిస్తూ తమ సమస్యలపై ప్రత్యేక దృష్టిని సాధించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత

- భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి ని ఆస్తి గా అందించాలి..
-చిన్నతనం నుండే పిల్లలకు ప్రకృతి గొప్పదనం గురించి తెలియజేయాలి..
-ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది...
- పక్షుల దాహార్తి తీర్చడానికి నీటి ముంతలు పంపిణీ...
- డాక్టర్ అనితా రెడ్డి...







**తరంగాలు ప్రతినిధి/ హన్మకొండ:**
ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ప్రకృతి పర్యావరణ ప్రేమికురాలు, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి పక్షుల దాహార్తి తీర్చడానికి నీటి ముంతలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పిచకలు పక్షుల దాహార్తి తీర్చడానికి పిల్లలకు, పెద్దలకు వేసవిలో మానవత్వంతో ఇంటిలో పెరడు, పిట్ట గోడలు, డాబాల మీద నీటి ముంతలు ఏర్పాటు చేయమని ప్రజలకు అవగాహన కల్పించి ముంతలు ఉచితంగా పంపిణీ చేశానని తెలిపారు. నిజానికి ఈ కాంక్రీటుయుగంలో ఉరపిచుకలు అంతరించి పోతున్నాయని వాటిని పరిరక్షించుకోవడం మన బాధ్యత అని ప్రభుత్వం సైతం దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. అడవులను కాపాడడం, చెట్లు పెంచడం, రేడి యేషన్ తో కూడిన వస్తువుల వాడకం తగ్గించడం, నీటి తొట్లను, ఆహారపు గింజలు ఏర్పాటు చేయడం వంటివి చేయాలన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. భవిష్యత్ తరాలకు అందించాల్సినవి కార్లు, బంగలాలు , బంగారం కాదని స్వచ్ఛమైన గాలి, నీరు, స్వచ్ఛమైన ప్రకృతి ని ఆస్తి గా అందించాలని అన్నారు. చిన్నతనం నుండే పిల్లలకు ప్రకృతి యొక్క గొప్పదనం, అవసరం తెలియజేయాలన్నారు. ప్రకృతి పట్ల ప్రేమని, ప్రకృతితో మమేకం అయ్యే విధంగా పిల్లలను పెంచాలని అన్నారు. మనషులలాగానే పశుపక్షాదులకు జీవించే హక్కు ఉందని వాటిని స్వేచ్ఛగా బతకనీయాలని, అంతరించిపోతున్న ఉర పిచ్చులను సమిష్టి కృషి తో కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. తన ఇంటి ఆవరణలో వందల కొలది చెట్లు నాటి నీటి తొట్లను,ఆహారపు చిప్పలను ఏర్పాటు చేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు డాక్టర్ అనితా రెడ్డి పబ్లిక్ గార్డెన్ వాకర్స్ కు, వివిధ కాలనీ వాసులకు సైతం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ గార్డెన్ వాకర్స్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న బుర్ర దేవేందర్ గౌడ్



**తరంగాలు /నడికుడ:**
నడికూడ మండలం గొల్లపల్లిలో జీల శ్రీనివాస్ ప్రేమలత దంపతుల 13వ వివాహ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ దర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్ బూరం పెద్ధచంద్రు చిన్న చంద్రు కొడారి శ్రీనివాస్ ముంజ విజేందర్ గౌడ్ జోంగోని అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ లో జెసి ఆకస్మిక పర్యటన

**తరంగాలు /డోర్నకల్**



డోర్నకల్ మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లెనిన్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు రాష్ట్ర ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి నుండి 10 కోట్లు రూపాయల నిధులు విడుదల చేయగా ఆ నిధులతో బంధం చెరువు శివారులో నీ రోడ్డు వద్ద అవసరమైతే ఎమర్జెన్సీ సైడ్ డ్రైన్ నిర్మాణాలను డోర్నకల్ లో ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం జడ్పీహెచ్ఎస్ వెనుకాల ఖాళీ ఉన్న స్థలంను జేసీ గారు పరిశీలించారు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఎమర్జెన్సీ సైడ్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని 250 మీటర్ల సిసి రోడ్డు ను నిర్మాణాలను చేపట్టాలని వార్డు కౌన్సిలర్ పోటు జనార్ధన్ రావు జెసి గారికి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు జనార్ధన్ తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గొప్పతనాన్ని వివరించిన చిన్నారులు



**తరంగాలు /శాయంపేట:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. దీనివలన విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని వివరించే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు విజయ్ అన్నారు. జిల్లా విద్యాధికారిగా ఐలి సాయి అమృత్, మండల విద్యాధికారులుగా కొండ అక్షయ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడుగా చందా హర్షిత్ కుమార్ ,పిఈటిగా కోకిల రిషితేజ్, ఉపాధ్యాయులుగా సిరి చందన, అక్షయ, ఆద్య, త్రినయని, అవంతిక, అయాన్, మేఘన, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తి రెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అవగాహన సదస్సు

- ఎంపీడీవో కే రవీందర్



**తరంగాలు /సంగెం**
సంగెం మండలలోని పోచమ్మ తండా గ్రామంలో సంధ్యారాణి గ్రామైఖ్య సంఘం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ- గ్రామీణాభివృద్ధి సంస్థ. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే రవీందర్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు, లీడర్లకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ ప్రతి కుటుంబానికి 100 పని దినాలు తన కుటుంబానికి, గ్రామ అభివృద్ధికి, కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందాలని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ ,కార్యదర్శి రమేష్, ఎఫ్ఏ దేవ్ సింగ్, సెర్ఫ్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బొజ్జ సురేశ్,సెర్ఫ్ వివోఏ రజిత, సంధ్యారాణి ఓబిలు పద్మ, అరుణ, శిరీష, దేవి, శ్రీదేవి, మంగమ్మ, లలిత, స్వరూప, క్రాంతి, మహిళలు, లీడర్లు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు . బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడివో, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు మరియు ఆర్డ బ్ల్యుఎస్ ఇంజినీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జలాశ యాల్లో నీటి లభ్యత తగ్గుతున్నందున రాబోయే రోజుల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ముందు ముందు ఏ ఏ ప్రాంతాల్లో ఎంత మేర నీటి లభ్యత ఉంటుందో, ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై కార్యాచరణ చేయాలన్నారు. బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ లు చేయాలని, ప్రయివేటు బావులు, నీటి వన రులు లీజుకు తీసుకోనుట చేయాలని అన్నారు. నీటి వనరులు ఉన్న గ్రామాల్లో సరిపోను ఉన్నది లేనిది



చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా విషయమై మంజూరు పనులు యుద్ధప్రా తిపదికన పూర్తి చేయాలన్నారు. బోర్ వెల్ ఆపరేటర్లు అనుమతి లేకుండా ప్రయివేటు బోర్లు వేస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బోర్ల మంజూరు విషయమై నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆమె అన్నారు. గత సంవ త్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయా లని అన్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిశుభ్రత పూర్తి బాధ్యత పంచాయతీ సెక్రటరీలదే అని ఆమె తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 350 ఇంకుడు గుంతలు మంజూరు చేసినప్పటికి ఇప్పటివరకు పూర్తి కాకపోవడం పై అసహనము వ్యక్తం చేసారు. వారం రోజులలో అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలి అని ఆమె ఎంపీడీఓ లని ఆదేశించారు.త్రాగునీటి ఎద్దడి కల్గకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, ఇంచార్జ్ డిపిఓ సుధీర్ కుమార్, అన్ని మండలాల మిషన్ భగీరథ డి ఈ లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మరియు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# దాను నాయక్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, కే వి పి ఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నిజాం రాజు జనగామ ప్రాంతంలో విసునూరు దొరలకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన పూర్తిగా తీసుకొని సమాజంలో ని ఆసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు బుధవారం రోజు తాను నాయక్ 74 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు కూడలి లోని తాను నాయక్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.... దేవరుప్పుల మండలం ధర్మపురం లంబాడి గిరిజనులకు సంబంధించిన భూమిని సుమారు 120 ఎకరాలను విసునూరు దొర ఆక్రమిస్తే ఈ భూమి మాకే దక్కాలని తాను నాయక్ కుటుంబం చుట్టుపక్కల ఉన్న గిరిజనులను ప్రజలను సమీకరించి ఆంధ్ర మహాసభ సంఘం నాయకత్వంలో విసునూరు దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే రజాకార్లను తోలి ఆ కుటుంబాన్ని గిరిజనులను అనేక రకాలుగా చిత్రహింసలు పెట్టినా వీరి పోరాటంతో వెనక్కి వెళ్లారు దానితో కుటుంబ సభ్యులను ఐదుగురిని ఒకేసారి చితిలో పేల్చి వారి చితిని వారే తగలబెట్టుకునేలాగా చిత్రహింసలు పెట్టి చంపేశారు. అయినా ఎర్రజెండా ను విడవకుండా దేశముకులు జమీందారులు దొరలు, రజాకార్లు భారత సైన్యం అండతో గ్రామాలపై పడి వందలాది మంది దళనాయకులను కాల్చి చంపారు. దీనికి వ్యతిరేకంగా తాను నాయక్ పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించారు రజాకార్ల సైన్యం దోరలు కలిసి అత్యంత దారుణ%శీ%గా 20 మార్చి1950లో చంపేశారు తుది గడియల్లో సైతం ఆయన పెదవులపై కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి శత్రువు అంతం చూడాలని నినాదాలు చేస్తూ వీర మరణం పొందాడని ఆయన కొనియాడారు. ఇలాంటి మహోన్నతమైన చరిత్ర కలిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని రజాకార్ల సినిమా పేరుతో హిందూ ముస్లింల గొడవగా చూపించడం ఎంత హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు తాను నాయక్ స్ఫూర్తి గా కుల,మత, ప్రాంత అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి వీరన్న,మంద సంపత్ నాయకులు వి రాజు, ఓ.సాంబయ్య, జే రమేష్, కే ,కుమారస్వామి,రవీంద్ర, మనోహర్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య,జిల్లా కమిటీ సభ్యులు సప్పిడి మనోహర్ రాజు, చారి,చేరాలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవగాహన సదస్సు

## నిర్వహించిన విద్యార్థులు

తరంగాలు /నడికూడ:
హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం యందు రైతులకు పంటల పై పిచికారి ఎలా చేయాలో ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినిలు అవగాహన కల్పిస్తూ,మాట్లాడుతూ మందు ద్రావణం తయారు చేయడానికి శుభ్రమైన నీటిని మాత్రమే వాడాలి స్ప్రేయర్ లోని ఫిల్టర్లను, నాజీలను, పైపులను తరచుగా శుభ్రపరుచుకోవాలని గ్రామీణ ప్రాంతంలో నిరక్ష్యరాశ్యులైన రైతాంగం, రైతు కూలీలకు పంటలకు పురుగు మందుల పిచికారీ సమయంలో సరైన అవగాహన లేకపోవటంతో జాగ్రత్తలపై ఏమాత్రం శ్రద్ధపెట్టటంలేదు. పురుగు మందుల పిచికారీ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని పంటపొలాల్లో పురుగు మందులు పిచికారీ సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించటం మంచిదని పురుగుమందు పిచికారీలో సూచనలుబీ పురుగు మందు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు, చేతికి గ్లౌజులు, ముక్కుకి, కళ్ళకు, రక్షణగా కవచాలు ధరించాలని సస్యరక్షణ మందులు మానవ శరీరం యొక్క వివిధ భాగాల నుండి లోపలికి ప్రవేశిస్తాయి కాబట్టి రక్షణ దుస్తులు తప్పనిసరిగా వాడాలని వదులుగా ఉన్న దుస్తులను ధరించాలి బిగుతుగా ఉండే దుస్తులను ధరించరాదని పిచికారీ చేసిన వెంటనే సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి ధరించిన దుస్తులను, కవచాలను, ఉతికి ఆరబెట్టుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు, గాలి వేగంగా విస్తున్నప్పుడు, మంచు కలిగిన వాతావరణం ఉన్నప్పుడు, వర్షం కురిసే ముందు ఎలాంటి మందులు పంటలపై పిచికారి చేయరాదు. వాతావరణ పరిస్థితులను గమనించి మందు పిచికారి



చేసిన తర్వాత కనీసం నాలుగు గంటల వరకు వర్షం కురవదు అని నిర్ధారణకు వస్తే మందు పిచికారి చేసుకోవాలని మందులు పిచికారి చేసే సమయంలో నీరు త్రాగడం, ఏవైనా ఆహారాలు తినడం, గుట్కాలు నమలడం, పాన్ పరాకులు నమలడం, పొగ త్రాగడం, చేతి వేళ్లతో కళ్ళను నలపడం, చేయరాదు. అలాగే పిల్లలతో పురుగుమందుల పిచికారి చేయించకూడదని సస్యరక్షణ మందులు పిచికారి చేసిన పొలములో గాని పొలం చుట్టూ ఉన్న గట్ల పైగాని పశువులను మేపటం చేయకూడదని ఆహార పంటలపై, కూరగాయ పంటలపై, పశుగ్రాస పంటలపై, సస్యరక్షణ మందులు పిచికారి చేసినప్పుడు 8 నుండి10 రోజుల వరకు వేచిఉండి తర్వాత పంటలు కోయడం గాని కూరగాయలు కోయడం, పశుగ్రాసం కోయటం చేపట్టాలని పురుగుమందు వాడేసిన కాళీ డబ్బాలను పొలములో చిందరవందరగా వదిలేయకుండా గుంత తీసి పూడ్చి వేయాలి ప్లాస్టిక్ డబ్బాలను కాల్చివేయాలని రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినీలు శ్రీలత, శరణ్య, భవాని, గాయత్రి, సింధూరావు, జోష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల భద్రతల పట్ల

## సమస్యలు తలెత్తకుండా చూడాలి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... ముందు జాగ్రత్తగా హిస్టరి షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24 7 నిఘా ఉండాలన్నారు. అదేవిధంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాల పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. గత ఎన్నికలలో నమోదు అయిన కేసులు, చార్జ్‌షీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా



పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్ పై విస్తృత ప్రచారం చేయాలని,యువతతో సమావేశాలు నిర్వహించి సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్థవంతంగా విధుల నిర్వహించాని ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లగా విభజించి ఎస్సై/ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్ కు భాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసిపి అవినాష్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్ద నాగారం సబ్ స్టేషన్

## ఆకస్మికంగా తనిఖీ

**- సి. ఎం. డి వరుణ్ రెడ్డి**



తరంగాలు/ నరసింహులపేట
వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని సిఎండి వరుణ్ రెడ్డి వేసవి కాలంలో పంటల సాగు చేస్తున్న రైతులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించాలని సీఎం వరుణ్ రెడ్డి సూచించారు. మండలంలోని పెద్ద నాగారం సబ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాన్స్ఫారాలు సబ్ స్టేషన్ల లో ఏవైనా మరమ్మతు ఉంటే వెంట వెంటనే చేయాలన్నారు వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ లో అంతరాయం కలగకుండా చూసుకోవడం సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ నరేష్, ఎస్ఈ డి ఈలు అనిల్,

# పశువులకు గాలి

## కుట్టు వ్యాధి నివారణ టీకాలు

తరంగాలు /సంగెం
బుధవారం మండలంలోని నర్సనగర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులలో వచ్చు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు మాట్లాడుతూ గ్రామంలోని పశువులకు సకాలంలో నివారణ టీకాలు వేయించుకొని జబ్బుల నుండి రక్షించుకోవాలని సూచించారు. పశువులకు గాలి కొట్టు వ్యాధి లక్షణాలు పశువుల కాళ్లకు, మూతికి పుండ్లు కావడం తీవ్రంగా జ్వరం ఉండుట మేత సరిగా మేయక పోవడం ఇలాంటి లక్షణాలతో ఉన్న పశువులను గాలి కొట్టు వ్యాధి అని నిర్ధారించవచ్చు అని అన్నారు. పశువులకు జబ్బు వచ్చిన తర్వాత వైద్యం చేయించుట కంటే ముందుగా టీకాలు వేయించి నివారించడమే ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్రలు, కమలాకర్, బాబు జితేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# తొలివిడత

## ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ-,తరంగాలు : ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్మూకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# ఎన్నికల ముందు ఉచిత హామీలపై పిల్

**-విచారణకు స్వీకరించిన సుప్రీం**


తరంగాలు/న్యూఢిల్లీ ): ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలను వాగ్దానం చేసే పద్ధతికి వ్యతిరేకంగా దాఖలైన పిల్‌ను గురువారం విచారణకు లిస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది. ఎన్నికల ముందు ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలను స్తంభింపజేయడానికి, అటువంటి రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌కు సూచనలు ఇవ్వాలని పిల్ దాఖలు చేశారు. "ఇది ముఖ్యమైనది. మేము దీన్ని రేపు బోర్డులో ఉంచుతాము" అని ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని న్యాయవాది, పిల్ పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విన్నపాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నందున ఓటర్ల నుంచి అనవసర రాజకీయ ఆదరణ పొందేందుకు ప్రజాకర్షక చర్యలపై పూర్తి నిషేధం విధించాలని, ఎన్నికల కమిషన్ తగిన నిరోధక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు ఉచిత



హామీలు ఓటర్లను అనవసరంగా ప్రభావితం చేస్తాయని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తుందని ప్రకటించాలని కోర్టును పిల్ పేర్కొంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉచితాలను అందజేస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకే పెను ముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిటిషనర్ వాదించారు. "ఈ అనైతిక ఆచారం అధికారంలో కొనసాగడానికి ఖజానా ఖర్చుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం లాంటిది. ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షించడానికి దీనిని నివారించాలి" అని పిల్ పేర్కొంది. రాష్ట్ర పార్టీగా గుర్తింపు కోసం షరతులతో వ్యవహరించే ఎన్నికల చిహ్నాలు (రిజర్వేషన్ కేటాయింపు) ఆర్డర్ 1968లోని సంబంధిత పేరాగ్రాఫ్‌లలో " ఎన్నికల ముందు ప్రజా నిధి నుండి అహేతుకమైన ఉచితాలను రాజకీయ పార్టీ వాగ్దానం/పంపిణీ చేయకూడదు" అనే అదనపు షరతును చేర్చడానికి ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరింది. ఎన్నికలకు ముందు ప్రభుత్వ నిధుల నుంచి ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా.. ప్రైవేట్ వస్తువులు లేదా సేవల వాగ్దానం లేదా పంపిణీ రాజ్యాంగం విరుద్ధమని.. ఆర్టికల్ 14తో సహా అనేక అధికరణలను ఉల్లంఘించినట్లు ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. దేశంలో ఎనిమిది జాతీయ రాజకీయ పార్టీలు, 56 రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య దాదాపు 2,800. 18వ లోక్‌సభకు ఏడు దశల ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి దశలో పోలింగ్ జరగనున్న 102 పార్లమెంట్ నియోజకవర్గాలకు నామినేషన్ ప్రక్రియ బుధవారం నోటిఫికేషన్ జారీతో ప్రారంభమైంది.

# మరో రెండురోజులు

## చల్లటి వాతావరణం



(మొదటి తరువాయి)

ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ తెలిపింది. జార్ఖండ్ నుంచి కోస్తా ఒడిస్సా మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తాంధ్రలో కొన్నిచోట్ల, దక్షిణ కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని..సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉన్న ద్రోణి బలహీన పడింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో వాతావరణం చల్లబడి వర్షాలు కురుస్తుంటే...రాయలసీమలో మాత్రం ఎండ దంచికొడుతోంది. మరో రెండురోజులపాటు వేడి, ఉక్కపోత ఎక్కువ అవుతుందని వాతావరణశాఖ తెలిపింది. ల్గ÷దరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. మార్చికి మందే ఎండలు ఠారెత్తించగా... ఇప్పుడు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో నగరవాసులు ఉపశమనం పొందారు. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

# నేడు, రేపు భూటాన్ లో ప్రధాని మోడీ పర్యటన

**-ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ**



తరంగాలు-న్యూఢిల్లీ,): దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగుతున్న ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. రెండు రోజుల టూర్ ఖరారైంది. మార్చి 21, 22 తేదీల్లో ప్రధాని మోడీ భూటాన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. మోడీ మార్చి 21, 22న రెండ్రోజుల పాటు భూటాన్‌లో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య సుదీర్ఘ కాలం నుంచి సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరగనుంది. పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ.. భూటాన్ రాజు హిస్ మెజెస్టి జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్‌ను కలవనున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అలాగే భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో కూడా భేటీ అయి మోడీ చర్చలు జరపనున్నారు. ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా ముందుకు సాగనున్నారు. ఇదిలా ఉంటే భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే జనవరిలో రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తన మొదటి విదేశీ పర్యటనలో భాగంగా గత వారం ఐదు రోజుల పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. టోబ్గే మార్చి 14న ఢిల్లీలో మోడీతో సమావేశమయ్యారు, ఈ సమయంలో భూటాన్‌ను సందర్శించాల్సిందిగా మోడీని ఆహ్వానించారు. ఈ ఏడాది జనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత టోబ్గే విదేశీ పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. భారతదేశం-భూటాన్ మధ్య ప్రత్యేక భాగస్వామ్యానికి సంబంధించిన వివిధ అంశాలపై దృష్టి సారిస్తూ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్డీఏకి 400 సీట్లు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం మోడీ దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. తొలి విడతలో దక్షిణాది రాష్ట్రాల్లోనూ పోలింగ్ జరగనుంది. దీంతో ఆయన సౌతిండియాపై దృష్టి పెట్టారు.

# మళ్లీ సొంతగూటికి తమిళిసై



తరంగాలు-చెన్నై,

తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర రాజన్ మళ్లీ పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. తిరిగి సొంతగూటికి చేరారు. చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీలో చేరిపోయారు. తమిళిసైకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై కాషాయ కండువా కప్పారు. గతంలో తమిళిసై బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తమిళనాడు బీజేపీ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేశారు. అయితే తమిళిసై ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. తమిళనాడులో బలపడేందుకు బీజేపీ అనేక ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరించేందుకు చర్యలు చేపట్టింది. బలమైన నేతలను లోక్ సభ ఎన్నికల బరిలో దింపాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే తమిళిసైని తిరిగి పార్టీలోకి తీసుకొచ్చింది. తన రాజకీయ రీఎంట్రీ పై తమిళిసై స్పందించారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సేవ చేయాలన్న లక్ష్యంతో తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాయనని స్పష్టం చేశారు. తమిళిసై తిరిగి బీజేపీలో చేరడంపై ఆ పార్టీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే 400 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు.

# టిఫిన్ సెంటర్‌లో సిలిండర్ పేలుడు

**-మంటల్లో పూర్తిగా దగ్ధమైన షాపు**
**-పేలుడు ధాటికి పరుగులు తీసిన జనం**



హైదరాబాద్,తరంగాలు-: నగరంలో మరోచోట పేలుడు సంభవించింది. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పేలుడు సంభవించడంతో శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పెను ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంక్ ముందు ఉన్న బ్రెడ్ ఆమ్లెట్ షాప్‌లో బుధవారం సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలింది. పేలుడు శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటల్లో షాపు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో.. ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. గ్యాస్ సిలిండర్ పేలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. రైతుబజార్ సమీపంలో పెట్రోల్ బంక్ ముందు టిఫిన్, స్నాక్స్ షాప్ నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం ఆ షాప్‌లో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. మంటలు చెలరేగి షాపు పూర్తిగా దగ్ధమైంది. షాప్ నిర్వాహకుడు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని ఆర్పివేశారు. గ్యాస్ సిలిండర్ పెద్ద శబ్దంతో పేలడంతో స్థానికులు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ఎకరాకు 25వేలు వెంటనే చెల్లించాలి**
**-కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్**



తరంగాలు-సిరిసిల్ల,

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. వెంటనే పంట నష్టాన్ని గుర్తించి రైతులకు భరోసా ఇవ్వాలని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి వర్షం పాలైందని తెలిపారు. పదేళ్లలో ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. పంటల బీమా అమలు చేయాలని.. ఎన్నికల పేరుతో కాలయాపన చేయొద్దని హితవుపలికారు. రైతులను ఆదుకోవాలని... తాము సహకరిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. రెండు రోజుల క్రితం సిరిసిల్లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడిన విషయం తెలిసిందే. వరి కోత దశలో ఉన్న వరి పొలాలకు వడగండ్ల వానతో నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి వరి పంటలు నేలరాలాయి. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

# బెంగాల్‌లో మళ్లీ రక్తపాతం

**-రాళ్లు రువ్వుకున్న బీజేపీ-టీఎంసీ కార్యకర్తలు**



తరంగాలు-కూచ్‌బెహార్,


పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో కేంద్ర అధికార పార్టీ బీజేపీ, రాష్ట్ర అధికార పార్టీ టీఎంసీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్, రాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఉదయన్ గుహ సమక్షంలో ఈ ఘర్షణ జరిగింది. కూచ్ బెహార్ జిల్లాలోని దిన్హటా పట్టణంలో మంగళవారం రాత్రి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), భారతీయ జనతా పార్టీ (బిజెపి) మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణ, రాళ్ల దాడిలో కొంతమంది పోలీసులతో సహా పలువురు గాయపడ్డారని బెంగాల్ పోలీసులు తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దిన్హటా, మమత ప్రభుత్వంలో ఉత్తర బెంగాల్ అభివృద్ధి మంత్రి ఉదయన్ గుహ, కూచ్ బెహార్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ పరస్పరం హింసను ప్రేరేపించారని ఆరోపించారు. అయితే గొడవ జరిగినప్పుడు ఇద్దరు నేతలు అక్కడే ఉన్నారని అంగీకరించారు. లోక్‌సభ ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో ఇదే తొలి రాజకీయ హింస. రాష్ట్రంలో ఇంతటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. తరచుగా ప్రత్యర్థి రాజకీయ పార్టీల మద్దతుదారులు ఒకరితో ఒకరు ఘర్షణ పడుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రెండు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నంలో ఒక పోలీసు అధికారి తలకు గాయమైంది. ఈ ఘర్షణలో పలు దుకాణాలు ధ్వంసమైనట్లు పోలీసు అధికారి తెలిపారు. ఈ సంఘటనకు నిరసనగా బుధవారం ఉదయం నుండి దిన్‌హటాలో 24 గంటల బంద్‌కు టీఎంసీ పిలుపునిచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఉదయన్ గుహాను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి కార్యకర్తలు దిన్‌హటా పోలీస్ స్టేషన్ వెలుపల ఆందోళన ప్రారంభించారు. మరోవైపు ఈ ఘటనపై ఎన్నికల సంఘం నివేదిక కోరింది. తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరి 2019లో కూచ్ బెహార్ లోక్‌సభ స్థానంలో గెలిచి కేంద్ర మంత్రిగా పనిచేసిన నిసిత్ ప్రమాణిక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నప్పుడు ఉదయన్ గుహ మద్దతుదారులు ఎలాంటి రెచ్చగొట్టకుండా తన బృందంపై దాడి చేశారని ఆరోపించారు. ప్రామాణిక్ మాట్లాడుతూ, "మేము కాన్వాయ్‌లో కదులుతున్నాము, అది ఆగిపోయింది. మా కార్యకర్తలను కొట్టమని గుహ తన మద్దతుదారులను కోరాడు. దీంతో నేను నా కారు నుండి దిగవలసి వచ్చింది. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో గుహ హింసను ప్రేరేపిస్తున్నాడు. ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి.. బీజేపీకి ఎవరు మద్దతిచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానిక వ్యాపార వర్గాలకు గుహ చెబుతూ వస్తున్నారు. కేంద్ర మంత్రి ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రి ఉదయన్ గుహ, "నేను నా పుట్టినరోజు సందర్భంగా కార్మికులు నిర్వహించిన ఒక కార్యక్రమంలో నుండి తిరిగి వస్తున్నాను. ప్రమాణిక్ కాన్వాయ్ వచ్చేసరికి నేను రోడ్డు మీద నిలబడి ఉన్నాను. వారు మాపై బాణాలు విసిరారు.

# వాణి విద్యానికేతన్ స్కూల్ ను సిజ్ చెయాలి

**-ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి...**
**-వామపక్ష విద్యార్థి సంఘాలు**
**ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ...**

తరంగాలు,వరంగల్ జిల్లా ప్రతినిధి:

బుధవారం రోజున వరంగల్ ఆర్ జే డి కార్యాలయంలో సూపరింటెడెంట్ కి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదల్లా శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ.....వరంగల్ జిల్లా కరీమాబాద్ ఏస్ ఆర్ ఆర్ తోట ప్రాంతం లోని వాణి విద్యానికేతన్ లో నాలుగో తరగతిని చదువుతున్న కీర్తన అనే విద్యార్థిని చితకబాదిన సంఘటనపై విచారణ జరిపి విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆటస్థలం ఫైర్ సేఫ్టీ క్వాలిఫై టీచర్ , మరియు ఒక బ్రాంచ్ కి మాత్రమే పర్మిషన్ ఉంటే మరొక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ ప్రభుత్వాన్ని మరోపక్క తల్లిదండ్రులను మోసం చేస్తూ స్కూల్ నడిపిస్తు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. వరంగల్ ఎంఈఓ విజయ్ కుమార్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా వాణి విద్యానికేతనం పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకొని,పాఠశాలకు ప్రభుత్వం నుండి ఏలాంటి పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న వాణి విద్యానికేతన్ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్‌పై ఈడీ ఆగ్రహం

తరంగాలు-న్యూఢిల్లీ

: మద్యం పాలసీ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ద్వారా పదేపదే సమన్లు ??పంపడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ పిటిషన్‌పై బుధవారం (మార్చి 20) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ సీఎం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందాలని కోరారు. దీనిపై ఈడీ మాట్లాడుతూ.. కేజ్రీవాల్ దర్యాప్తు సంస్థ ముందు హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని, సాకులు చెబుతోందని అన్నారు. విచారణ సందర్భంగా ఢిల్లీ సీఎం వేసిన పిటిషన్ విచారణకు అర్హమైనది కాదని ఈడీ పేర్కొంది. దీనిపై రిప్లై దాఖలు చేస్తాం. దీనిపై ఇంకా సమన్లు ??ఏమైనా ఉన్నాయా అని ఈడీని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై దర్యాప్తు సంస్థ స్పందిస్తూ.. గురువారానికి సమన్లు పంపినట్లు తెలిపింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందాలని కోరారు. ప్రశ్నించే సాకుతో కేజ్రీవాల్‌ను



పిలిచి అరెస్టు చేయాలని ఈడీ భావిస్తున్నట్లు ఆప్ నేతలు చెబుతున్నారు. దర్యాప్తు సంస్థ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎప్పుడు సమన్లు జారీ చేసిందని హైకోర్టు ఈడీ న్యాయవాదిని ప్రశ్నించింది. న్యాయవాది ఎస్వీ రాజు స్పందిస్తూ.. 2023 నవంబర్ 2న తొలి సమన్లు జారీ చేశామన్నారు. అయితే ఇప్పుడు ఎన్నికల నెపంతో సమన్ల నుంచి తప్పించుకునేందుకు కేజ్రీవాల్ సాకు చూపిస్తున్నారు. ఈ కేసులో పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ తనను తాను ప్రత్యేక వ్యక్తిగా భావిస్తారు. తనకు ప్రత్యేక హక్కులు కావాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇప్పుడు ఈడీని సమాధానం ఇవ్వాలని హైకోర్టు కోరింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ సమస్యకు సంబంధించిన మనీలాండరింగ్ కేసును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. దీనికి సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించాలన్నారు.

నవంబర్ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు పంపుతోంది. తాజాగా, ఆయనకు తొమ్మిదోసారి సమన్లు పంపగా, మార్చి 21న దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని కోరింది. అయితే ఢిల్లీ సీఎంకు సమన్లు ?పంపడం చట్ట విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ అంటోంది. ఈడీ సమన్లపై కేజ్రీవాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ సమన్లు ?చట్టవిరుద్ధమని పేర్కొంటూ దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావడానికి కేజ్రీవాల్ నిరాకరించారు.

# బిజీ షెడ్యూల్ కారణంగానే చిరు ఆఫర్ తిరస్కరణ

## నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ వెల్లడి



కొందరు అగ్ర హీరోలు తమ సినిమాల్లోని కీలక పాత్రకు ఫలానా నటుడైతేనే న్యాయం చేస్తారని భావిస్తారు. ఎలాగైనా వారితో నటింపజేసేందుకు ప్రయత్నిస్తారు. కానీ, కొన్ని సందర్భాల్లో అది వీలుపడదు. ఎవరినైతే యాక్ట్ చేయించాలని అనుకుంటారో వారు అప్పటికే ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండడంతో డేట్స్ ఖాళీ లేక వచ్చిన అవకాశాన్ని సున్నితంగా తిరస్కరిస్తారు. ఇలా జరగడం అన్ని చిత్ర పరిశ్రమల్లో సాధారణమేగానీ దాదాపు నాలుగేళ్ల తర్వాత.. అదే హీరో అదే నటుడికి మరో ఆఫర్ ఇవ్వగా.. ఆ యాక్టర్ తొలుత ఏ ప్రాజెక్టు వల్ల తిరస్కరించారో రెండోసారి కూడా అదే మూవీ వల్ల 'నో' చెప్పడమనేది అరుదు. టాలీవుడ్ ప్రముఖ హీరో చిరంజీవి తన సినిమాల కోసం మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను సంప్రదించగా ఆయన తిరస్కరించారు. నాటి సంగతులను పృథ్వీరాజ్ తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో నెమరువేసుకున్నారు. హిస్టారికల్ ఫిల్మ్ 'సైరా'లో ఓ పాత్ర కోసం చిరంజీవి నన్ను సంప్రదించారు. అందులో నటించాలనే ఆసక్తి ఉన్నా సాధ్యపడలేదు. 'సర్ నేను ఆడుజీవితం అనే లార్జర్‌దేన్ లైఫ్ సినిమా చేయబోతున్నా. కాల్షీట్లు మొత్తం దానికే కేటాయించా' అని చెబితే ఆయన పరిస్థితి అర్థం చేసుకున్నారు. కొన్నాళ్ల తర్వాత తాను హీరోగా తెలుగులో 'లూసిఫర్' రీమేక్‌ను తెరకెక్కించాలని కోరారు. 'సైరా' సమయంలో ఏదైతే సమాధానం చెప్పానో 'లూసిఫర్' విషయంలోనూ నేను అదే చెప్పడంతో ఆయన షాక్ అయ్యారు. ఆయన అడిగిన టైమ్‌కి నేను 'ఆడుజీవితం' సినిమాకి సంబంధించి వేరే పనుల్లో బిజీగా ఉండేవాణ్ని' అని పృథ్వీరాజ్ తెలిపారు. చిరంజీవిలానే రామ్‌చరణ్ జెంటిల్‌మ్యాన్ అని పేర్కొన్నారు. విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన పృథ్వీరాజ్ 'లూసిఫర్'తో దర్శకుడిగా మారారు. ఈయనకు కుదరకపోవడంతో ఆ చిత్రాన్ని చిరంజీవి హీరోగా 'గాడ్ ఫాదర్' పేరుతో డైరెక్టర్ మోహన్ రాజా తెలుగులో తెరకెక్కించారు. బతుకుదెరువు కోసం కేరళ నుంచి సౌదీకి వలసవెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవితాధారంగా తెరకెక్కించిన చిత్రమే 'ఆడుజీవితం'. డైరెక్టర్ పదహారేళ్ల కల ఇది. ఇందులో బానిస జీవితాన్ని అనుభవించే వలస కూలీగా కనిపించనున్నారు పృథ్వీరాజ్. విదేశాలకు వలసవెళ్లిన వ్యక్తులు బతకటం కోసం ఎలాంటి కష్టాలు ఎదుర్కొంటారు? పాస్ పోర్టులు లాక్కొని వారిని బానిసలుగా ఎలా మార్చుకుంటారనేది ఈ సినిమాలో చూపించనున్నారు. 2018లో చిత్రీకరణ ప్రారంభమైనా కొవిడ్ ఇతరత్రా కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. అమలాపాల్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకురానుంది. 'ది గోట్ లైఫ్' పేరుతో ఇంగ్లిష్‌లో విడుదల కానుంది.

# గుంటూరు కారంతో

## క్రికెటర్ అశ్విన్ ఫిదా



మహేశ్‌బాబు నటించిన సరికొత్త చిత్రం 'గుంటూరు కారం'పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించారు . ఇదొక వినోదాత్మక చిత్రమన్నారు. తనకెంతో నచ్చిందన్నారు. ప్రధాన నటీనటుల డ్యాన్స్ చూసి ఆశ్చర్యపోయానన్నారు. 'మహేశ్ నటించిన 'గుంటూరుకారం' చూడకపోతే చూడండి. ఎంటర్‌టైనింగ్ మూవీ. శ్రీలీల డ్యాన్స్ అదరగొట్టేసింది. మహేశ్‌బాబు మంచి డ్యాన్సర్. ఆయనతో కలిసి శ్రీలీల అద్భుతంగా డ్యాన్స్ చేసింది అని ఓ ఇంటర్వ్యూలో అశ్విన్ చెప్పారు. మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రమిది. తల్లి సెంటిమెంట్‌తో యాక్షన్ డ్రామాగా దీనిని తీర్చిదిద్దారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాశ్‌రాజ్, జగపతిబాబు, రమ్యకృష్ణ, జయరాం, మురళీ శర్మ, రావు రమేశ్ కీలకపాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి స్పందనలు సొంతం చేసుకుంది. 'కుర్చీమడతపెట్టి' పాటలో మహేశ్‌బాబు - శ్రీలీల డ్యాన్స్ అభిమానులను ఉర్రూతలూగించింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రస్తుతం ఇది అందుబాటులో ఉంది

# స్పై

# యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'

## నటి సమంత పోస్టర్ విడుదల



ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే రూపొందిస్తున్న మరో స్పై యాక్షన్ సిరీస్ 'సిటాడెల్'. ఇందులో వరుణ్ ధావన్, సమంత జంటగా నటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి 'సిటాడెల్: హనీ బన్నీ' అనే టైటిల్‌ని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది నిర్మాణ సంస్థ. బాలీవుడ్ ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ నిర్వహించిన ప్రైమ్ వీడియో ప్రెజెంట్స్ కార్యక్రమంలో ఈ వివరాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ...'నేనింతగా యాక్షన్ చేస్తానని ఏనాడూ ఊహించలేదు. కనీసం ఇందులో భాగమవుతానని చివరిక్షణం వరకూ అనుకోలేదు. ఈ సిరీస్ కోసం శారీరకంగా ఎంతో శ్రమించా. రాజ్, డీకే చాలా ప్రతిభావంతులు. అమెరికన్ 'సిటాడెల్'ని భారతీయ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది' అంటూ చెప్పుకొచ్చింది. 'ఇదొక అద్భుతమైన స్పై యాక్షన్ థ్రిల్లర్. ఇందులోని సన్నివేశాలు, ప్రేమకథ ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి' అని తెలిపింది సిరీస్ బృందం. కే కే మేనన్, సిమ్రాన్ తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ ప్రాజెక్టు అమెజాన్ ప్రైమ్‌లో త్వరలో విడుదల కానుంది.



# ఆయ్ చిత్రం నుంచి సూఫియానా సాంగ్ విడుదల

నార్నే నితిన్ , నయన్ సారిక హీరోహీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆయ్'. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తుండగా.. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా జరుపుకుంటోంది. రీసెంట్‌గా టైటిల్ రివీల్‌కు సంబంధించిన కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన విషయం తెలిసిందే. అలాగే ఫస్ట్ లుక్ కూడా మంచి స్పందనను రాబట్టుకుంది. తాజాగా ఈ సినిమా నుండి మెలోడి ఆఫ్ ది సీజన్ అనిపించేలా 'సూఫియానా..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ మధ్యకాలంలో సూపర్ హిట్ పాటలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన రామ్ మిర్యాల ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. 'సూఫియానా..' సాంగ్‌ను రామ్ మిర్యాల, సమీర భరద్వాజ్, రమ్యశ్రీ పాడారు. శ్రీమణి ఈ పాటకు సాహిత్యాన్ని అందించారు. చక్కగా అందరికీ అర్థమయ్యేలా ఈ లిరికల్ సాంగ్ ఆకట్టుకుంటోంది. అందమైన లొకేషన్స్, బ్యాగ్రౌండ్‌లో అలరించే గోదావరి అందాలు.. నార్నే నితిన్, నయన్ సారిక మధ్య కనిపిస్తోన్న కెమిస్ట్రీ ప్రేక్షకులను అలరింపజేస్తోంది. సింపుల్ కొరియోగ్రఫీలో 'సూఫియానా..' మెలోడి సాంగ్ అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఉంది. 'ఆయ్' సినిమాను ప్రారంభం నుంచి సరికొత్తగా ప్రమోట్ చేస్తున్నారు. ఇది సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతూ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ డిఫరెంట్ ప్రమోషనల్ యాక్టివిటీస్ సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతోన్న ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా, సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**